17

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

12 బుధవారం, జూన్ 2024 పేజీలు: 08


# సహజ వాయువు నిక్షేపాలపై ఆసక్తి

## ఇంకా తెలియని సర్వే ఫలితాలు
## గత ఏడాదివెల్లాల కేంద్రంగా అన్వేషణ



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలోని భూమిలో దాగి ఉన్న సహజవాయువు,, చమురు,క్రూడ్ ఆయిల్ వంటి నిక్షపల కోసం గత ఏడాది కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆయిల్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జి సి) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించింది రాజుపాళెం మండలం లోని వెల్లాల కేంద్రంగా సర్వే బృందం నిపుణులు ఇక్కడ భూమిలో దాగి ఉన్న సహజ వాయువు నిక్షపల అన్వేషణ కోసం సెన్సార్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వాహన సహాయంతో సర్వే చేశారు. గత 2023 ఏడాది వేసవికాలంలో ఈ సర్వే జరిగింది. ఇంకా ఈ సర్వే ఫలితాలు తెలియాల్సి ఉంది వెల్లాల, పగిడాల, దద్దనాల, వెంగలాయపల్లె, సోమాపురం తదితర ప్రాంతాలతో పాటు పెద్దమడియం మండలంలో ముమ్మర సర్వే చేశారు. కొంతమేర నంద్యాల జిల్లాలోని చాగలమర్రి మండల ప్రాంతంలో కూడా సర్వే జరిగింది. అక్కడక్కడ పొలాల్లో రిగ్గు వాహనాలతో బోర్లు కూడా వేసి సర్వే చేశారు. తొందరగా సర్వే ఫలితాలు వస్తే ఈ ప్రాంత అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని ప్రజలు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో విలువైన సహజ వాయువు నిక్షేపాల అన్నవాళ్లు కోసం గత రెండేళ్ల క్రితం చిన్నపాటి విమానం ఆరు సంవత్సరాల క్రితం హెలికాప్టర్ (ఎయిర్ క్రాఫ్ట్) సహాయంతో ముమ్మర సర్వే నిర్వహించారు. అప్పట్లో ఈ సర్వేపై ప్రజల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం నంద్యాల జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల,సంజామల, అవుకు ప్రాంతాల్లో ఓ ఎన్ జి సి ఆధ్వర్యంలో నియమించిన సర్వే బృందం ముమ్మరంగా భూగర్భ సహజవాయువు నిక్షపాల కోసం అన్వేషిస్తున్నట్లు తెలిసింది కేంద్ర ప్రభుత్వం మరింత చొరవ తీసుకుని సహజవాయువు నిక్షేపాల సర్వే ఫలితాలు తొందరగా ఈ ప్రాంత ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌తో ఇరువురు మృతి





ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట మండలం ఇబ్రహీంపేట గ్రామంలో ఒక ఇంట్లో విద్యుత్ షాక్కు గురై ఇద్దరు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల నుండి రాబడిన వివరాల మేరకు కోనేటి గంగమ్మ(63) అనే మహిళ అవసర నిమిత్తమై తన ఇంట్లో ఉన్న ఫ్రిజ్ ను తెరచగా దురదృష్టవశాత్తు ఫ్రిడ్జ్ కు కరెంట్ సప్లై కావడంతో షాక్ కొట్టిన సమయంలో ఆమె కేకలు వేయగా ఆ వీధిలో వెళ్తున్న పేరూరు .కొండయ్య (52) అనే వ్యక్తి ఆమెను రక్షించబోయి అతనికి కూడా కరెంటు సప్లై రావడం జరిగింది. మృతురాలు అక్కడికక్కడే మృతి చెందింది. అపస్మారక స్థితిలో ఉన్నటువంటి కొండయ్యను స్థానికులు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఒంటిమిట్ట సర్వజన ఆస్పత్రికి తరలిసు_తున్న క్రమంలో ఆయన కూడా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సంబంధిత విద్యుత్ శాఖ ఏ ఈ ఉదయ్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి బయలుదేరి విద్యుత్ షాకు ఏ విధంగా జరిగిందో అన్న కోణంలో పరిశీలించడం జరిగింది. ఇద్దరూ విద్యుత్ షాక్ తో మృతి చెందరంతో వారి ఇండ్లలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# నల్లపురెడ్డిపల్లెలో మలేరియా మాసోత్సవం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా మాసోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లపురెడ్డిపల్లె వైద్యాధికారి డాక్టర్. బాలాజీ మాట్లడుతూ దోమ పుట్టుకను నివారించాలి. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంక్ర మించే అవకాశం ఉంది. ముఖ్యంగా దోమల వ్యాప్తిని నివారిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు, దోమల నివారణకు ప్రతి శుక్రవారము డ్రైడే ఫ్రైడేగా నిర్ధారించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్ళి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త చెదారలను తొలగింపజేయడంతో పాటు మొక్కలు, నీటి కుండీలు, రుబ్బు రోళ్ళు లో ఉన్న నీటిని నిల్వలను తొలగింపచేసేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. దోమ వ్యాప్తి నివారణలో భాగంగా కదలిక లేని నీటి నిల్వలపై దోమలు గుడ్లు పెట్టి 8 నుండి 10రోజుల లోపు దోమగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ జగదీష్ ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన మెట్టుపల్లి కోమల్ రెడ్డి దంపతులు



ప్రొద్దుటూరు,మేజర్ న్యూస్: అప్రతిహత విజయం సాధించిన తెలుగుదేశం పార్టీకి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మనవరాలు మెట్టుపల్లి కోమల్ రెడ్డి ఆమె భర్త సుధీర్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ నగరంలో ప్రముఖ గైనకాలజిస్ట్‌గా కోమల్ రెడ్డి ఉన్నారు ఆమె భర్త సుధీర్ రెడ్డి కార్డియాలజీ డాక్టర్‌గా పని చేస్తున్నారు. తాత అయిన నంద్యాల వరదరాజుల రెడ్డి కోసం విజయం కోసం ఆమె ప్రొద్దుటూరులో ప్రచారం నిర్వహించారు. విజయంలో కోమలి రెడ్డి పాత్ర ఆమె తండ్రి మెట్టుపల్లి రామచంద్రారెడ్డి పాత్ర అధికంగా ఉంది. తన తాత విజయం సాధించడంతో ఆమె తెలుగుదేశం పార్టీకి అధినేత అయిన చంద్ర బాబు స్వగృహంలో భువనేశ్వరి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసు కొట్టివేత

వేంపల్లె మేజర్ న్యూస్: గతేడాది సెప్టెంబర్ నెలలో అక్రమంగా జర్నలిస్టులపై పెట్టిన కేసును మంగళ వారం పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ కొట్టి వేశారు. వివరాల్లోకి వెలితే 2023 సెప్టెంబర్ నెలలో వేంపల్లె పాపాఘ్ని నది నుంచి ఇసుక అక్రమ రవాణను చేస్తున్న టిప్పర్లను అడ్డుకున్నా రన్న అభియోగంపై ఒక ప్రైవేట్ సంస్థ ఇచ్చిన ఫిర్యాదు పై వేంపల్లి పోలీస్ స్టేషన్ నందు 9 మంది విలేకరులపై కేసు నమోదు చేశారు. అయితే విచారణ అనంతరం నిజా నిజాలు తెలుసుకుని ఈ కేసు ఫాల్స్ కేసు అని తెలియడంతో కొట్టివేయడం జరిగిందని డిఎస్పీ వెల్లడించారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన సతీశ్ కుమార్ రెడ్డి

వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మాజీ శాసనమండలి డిప్యూటీ ఛైర్ మెన్ సింగారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు వైసీపీ వేంపల్లె మండల యువనేతలు రోహన్ నాగిరెడ్డి, తుషార్ నాగిరెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## - విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి (విఆర్ ఎస్-ఎస్) రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు ధీమా వ్యక్తం చేశారు. నేడు (బుధవారం) విజయవాడలో నాలుగోసారి ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడుకి విఆర్ఎస్ఎస్ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ వాల్మీకుల దశాబ్దాల కలైన ఎస్టీ రిజర్వేషన్ కూటమి ప్రభుత్వం తో సాకారమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.వైకాపా ప్రభుత్వ హయాంలో వాల్మీకులకు తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. ఎస్టి రిజర్వేషన్ అమలులో ఆ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. వాల్మీకుల స్థితిగతు లను ప్రధాని నరేంద్ర మోడీకి దృష్టికి తీసుకెళ్లి ఎస్టీ రిజర్వేషన్ అమలయ్యేలా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.దేశ చరిత్రలోనే అతిపెద్ద విజయం సాధించిన టిడిపి-జనసేన-బిజెపి కూటమికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించిన 164 మంది ఎమ్మెల్యే లు, 21 మంది ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

# నేడు జరిగే టిడిపి ర్యాలీ విజయవంతం చేయండి



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలో నేడు టిడిపి నాయకులు భారీ ర్యాలీ... తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవం చేయుచున్న శుభ సంద ర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రా రెడ్డి ఆదే శాల మేరకు ములకల చెరువు మండలంలోని హైస్కూల్ నుండి పెట్రోల్ బంక్ వరకు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని ఉదయం 9 గంటలకు ములకలచెరువుకు ప్రతి గ్రామంలోని కార్యకర్త నాయకులు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ పాలగిరి సిద్ద తెలిపారు.

# ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థి ఎంపిక



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు ఆదర్శ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థి బోనాల మొహమ్మద్ రెహాన్ ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపికైన వారికి నాలుగేళ్ల పాటు ప్రతి ఏడాదికి 12వేలు చొప్పున ఉపకార వేతనాలు ఇవ్వ నున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రాష్ట్రానికి పట్టిన పీడ వదిలింది



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్రానికి పట్టిన పీడ వదిలిపోయి, తెలుగు దేశం పార్టీ కూటమి ఘన విజయం సాధించి, నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అరాచక పాలనకు స్వస్తి చెప్పి పెద్దాయన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విజయదుంధుభి మోగించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీశైల శ్రీభ్రమరాంబికా సమేత శ్రీమల్లి కార్జునస్వామి వార్ల దర్శనం చేసుకుని మొక్కుబడి తీర్చుకోవ దం జరిగిందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ పేర్కొన్నారు.

# భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : 2024 ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాలేదన్న బాధ ఓవైపు ఉన్నప్పటికీ,పెరిగిన ఓటు శాతం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీదేనని సూచనలు స్పష్టంగా కనబడు తున్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. మంగళవారం రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో బెంగళూరు బస్టాండులోని మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ కారణంగా మూడునెలలపాటు ఇందిరాగాంధీ విగ్రహానికి ముసుగు వేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగియగానే ఇందిరాగాంధీ విగ్రహానికి ముసుగు తొలగించి శుభ్రం చేసి రంగులు వేయడం జరిగిందని వెల్లడించారు. బుధవారం నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం, ఈ గెలుపులో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించడం, మదనపల్లె ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా గెలుపొందడం శుభ పరిణామమని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లె అన్ని విధాల అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇకపోతే రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు పూర్తిగా తొలగిపోయి సంక్షేమ పాలన రావాలని కోరారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా



యర్రగుంట్ల మేజర్ న్యూస్ 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపికి అనుకూలమైన ఫలితాలు రానందున నైతిక బాధ్యత వహిస్తూ యర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు యం.ఉమాదేవి తన పదవికి మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా అందించడంలో ఎవరి ప్రోద్బలం లేదని, నా మనస్పూర్తిగా రాజీనామా చేస్తున్నామన్నారు. తన రాజీనామా పత్రాన్ని మార్కెట్ యాడ్ విభాగ సెక్రటరీ ప్రసాద్‌కు అందజేశారని తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా ఆమె కోరారు.

# వైభవంగా హనుమాన్ చాలీసా



చెన్నూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన చెన్నూరు ప్రధాన రామాలయంలో వెలసిన శ్రీ రాధాకృష్ణ మందిరం బృందావనంలో మంగళవారం హనుమాన్ చాలీసా కీర్తనలు పూజలు కమిటీ నిర్వాహకులు. భక్త రామదాసు స్వామి శిష్య బృందం భక్తులు కలిసి వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు వేద పండితులచే ఉత్సవ ఆంజనేయ స్వామికి వివిధ రకాల అభిషేక పూజలు నిర్వహించారు.రాధా కృష్ణులకు ప్రత్యేక అలంకరణ నిర్వ హించారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు భక్త రామదాసు స్వామి బృందంచే హనుమాన్ చాలీసా కీర్తనలు భజనలు నిర్వహించారు. మధ్యాహ్నం నాణ్యంపల్లి గోవర్ధన్ వారి తల్లిదండ్రులు నాణ్యంపల్లి గంగన్న, తులసమ్మ జ్ఞాపకార్థం భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులు, అనేకమంది భక్తులు హాజరయ్యారు.

# కామనూరులో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డా.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఆషాడే సమావేశంలో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో డా.జ్యోతి కాన్పులు స్త్రీ వ్యాధి వైద్య నిపుణురాలు..తల్లీ పిల్లల హాస్పిటల్.. మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండ ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలి మంచి పౌష్టికాహారం తీసుకోవాలి ఆడ మగ ఎవరైనా ఇద్దరు చాలు ఆడ బిడ్డ అని తక్కువగా చూడరాదు లింగ వివక్ష చూపరాదని పేర్కొ న్నారు. డా శ్రీనివాస్ మాట్లాడుతూ నార్మల్ కాన్పులకు అనుకూలంగా వసతులు ఉన్న కామనూరు పిహెచ్‌సీకి గర్భవతులను పంపాలని ఇంకా మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి నీరు నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకొని మలేరియా డెంగీ చికెన్‌గున్య జ్వరాలు డయేరియా రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశం అనం తరం ఆడపిల్లను రక్షిద్దాం- ఆడపిల్లను చదివిద్దాం అంటూ ర్యాలీ మలేరియా వ్యతిరేక మాసోత్సవం పైన ఆశలు ఆరోగ్య కార్యకర్తలు సిహెచ్ఓ లతో ర్యాలీ నిర్వహించడం మరియు పిహెచ్ సీ పరిధి ఈశ్వర రెడ్డి నగర్‌లో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ సూపర్ వైజర్ బి.ఏ. వరప్రసాద్ పర్యటించి డ్రైడే ఫ్రైడే గురించి దోమలు పెరగకుండా కుట్టకుండా చూసుకోవాలి అని ర్యాలీలో తెలపటం జరిగింది. ఈరోజు జరిగిన పియం ఎస్‌యమ్ కార్యక్రమంలో 27 మంది గర్భవతులకు ఉచితంగా సేవలను అందించడం జరిగింది. కార్యక్రమంలో సీహెచ్ఓ కృష్ణమ్మ అప్తాల్మిక్ ఆఫీసర్ తేజ హెల్త్ అసిస్టెంట్‌లు సుబ్బయ్య శ్రీను హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ సీహెచ్ఓలు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని వినతి



వేంపల్లె మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అమలవుతున్న కార్మిక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కూడా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని, కూటమి నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వం తమ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందన్నారు. సంక్షేమ బోర్డుతో పాటు పెండింగ్‌లో ఉన్న క్లయిమ్స్, గుర్తింపు కార్డులు, కార్మిక కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నబాబుపై ఆశలు పెట్టుకున్న మండల ప్రజలు

సిద్ధవటం మేజర్ న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీల పైన సిద్దవటం మండల ప్రజలు ఆశలు పెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం అన్నారు. మాచుపల్లి ఖాదర్ బంగ్లా వంతెన పనులు పై పెన్నా నది తీర ప్రాంతాల రైతుల భూములు వరద తాకిటికి కోతకు గురైన భూములను ప్రభుత్వం అధికారం వచ్చాక ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన



జమ్మలమడుగు మేజర్ న్యూస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మైలవరం నందు డాక్టర్ ఎం.చంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆషాడే కార్యక్రమం ఏర్పాటు చేశారు లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నందు డెమో భారతి, డిప్యూటీ డెమో రమణమ్మ, ఆరోగ్య విద్యావేత్త, కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశ లాగిన్ కావాలని ప్రతి ఒక్క ఆశ వారి పరిధిలోని గ్రామాల్లో ఒక్క ఆడబిడ్డ గర్భం దాల్చిన స్త్రీల వివరాలను నమోదు చేయాలన్నారు, వారు స్కాన్ సెంటర్‌కి ఎక్కడికి వెళ్తున్నారు వారు అబార్షన్‌లు ఏమైనా చేయించుకుంటున్నారా, ఎక్కడ చేయించుకుంటున్నారు వారి వివరాలను డాక్యుమెంటేషన్ చేయలేకపోతున్నారని తరువాత రమణమ్మ డిప్యూటీ డెమో మాట్లాడుతూ గర్భస్థపూర్వ గర్భస్థ పిండ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి తెలుపుతూ ఈ చట్ట ప్రకారము ఏ గర్భిణీ స్త్రీ అయినా హాస్పిటల్‌కి వెళ్లి స్కాన్ చేయించుకునేటప్పుడు డాక్టర్లను ఆడ, మగ గురించి అడగరాదని అలా అడిగిన ఎడల అడిగినవారికి చెప్పినవారికి శిక్ష పడునని తెలిపారు, అలా తెలిపిన స్కాన్ సెంటర్ యాజమాన్యానికి మొదటిసారి తప్పిదముగా పదివేల రూపాయలు జరినామా మూడు సంవ త్సరములు జైలు, రెండవ సారి చెప్పిన ఎడల 50 వేల రూపాయల జరినామా ఐదు సంవత్సరములు జైలు పడునని హాస్పిటల్ మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆడపిల్లల సంఖ్య తగ్గుతున్నం దువలన జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, పోలీస్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ డిపార్ట్మెంటు కలిసి స్కాన్ సెంటర్స్‌ను ఇన్స్పెక్షన్ చేస్తున్నారని డేకాయ్ ఆపరేషన్ చేస్తున్నారని తెలిపారు. పి (ఎంఎస్ఏఎంఏ) ప్రోగ్రాం భాగంగా ఏ ఎన్‌సి కేసులకు ఆరోగ్య విద్య ఇవ్వడం జరిగింది లింగ నిష్పత్తి గూర్చి తెలపడం జరిగినది. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాలుగొన్నారు

# శాశ్విత సమగ్రచట్టం తేవాలి : సిఐటియు




బద్వేలు మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఉన్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు అన్నారు మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడే ప్రభుత్వం కార్మికు లకు అండదండగా నిలబడాలని గత ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయకపోవడం వలన ఘోరంగా ఓటమి పాలైందని ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసే విధంగా అడుగులు వేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సంక్షేమ బోర్డులు నిర్వీరం కాకుండా పునరుద్ధరించి ప్రత్యేకమైన బడ్జెట్ ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో 50 లక్షల మంది బిల్డింగ్ కార్మికులు, వీరికి లేబర్ డిపార్ట్మెంట్ ప్రకారం ప్రత్యేక గుర్తింపు కార్డు ఇచ్చి వారికి ఏదైనా పని ప్రదేశాలలో ప్రమాదాలు జరిగితే ప్రభుత్వమే పూర్తిగా వైద్యం అందించాలని రాష్ట్రంలో ఉన్నటువంటి అసంఘటితరంగా కార్మికులందరికి శాశ్వత సమగ్ర చట్టం అమలు చేయాలని కాబోయే ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చి రాష్ట్రంలో ఉన్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, స్కీం వర్కర్లైన అంగనవాడి ఆశ మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగినటువంటి ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు ఈ నూతన ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ గతంలో కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేసి కార్మికుల పక్షాన నిలబడతానని వాగ్దానం చేసి ఉన్నారు ఇప్పుడు అప్పుడు ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తు చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు సిఐటియు పట్టణ కోకన్వీనర్ బి.సి.కొండయ్య పట్టణ నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

# పలు చోరీ కేసుల్లో ముద్దాయి అరెస్టు

## పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో జరిగిన పలు చోరీ కేసుల్లో ముద్దాయి పి.శివకుమార్ ను అరెస్టు చేసినట్లు పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్ వివరాలు వెల్లడించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జనవరి 23న రాత్రి పట్టణ శివారులోని హనుమాన్ జంక్షన్ వద్ద టివిఎస్ స్టార్ సిటీ బైక్ ను పి. శివకుమార్ తో పాటు బి.చిన్నా లు కలిసి చోరీ చేశారు. అనంతరం అక్కడ నుంచి పులివెందుల రోడ్డులోని టీచర్ల కాలనీ వద్ద ఉన్న రామాలయం దగ్గరికీ వెళ్లి కటాంజనముకు బీగం పగులగొట్టి గర్భ గుడిలో ప్రవేశించారు. గుడిలో ఉన్న రాముడు, సీత, లక్ష్మణ, విగ్నేశ్వరుని వెండి కిరీటాలు, అభయహస్తం, సీతమ్మ మెడలో గల బంగారు మంగళ సూత్రాన్ని దొంగలించారు. అలాగే అక్కడ నుంచి దొంగలించిన బైక్ ద్వారా ఇడుపులపాయ అటవీ ప్రాంతంలో.. ఎవరు తిరగని ప్రదేశంలో దొంగలించిన వెండి, బంగారు వస్తువులను దాచిపెట్టారు. మరుసటి రోజు తెల్లవారుజామున సీతమ్మ వారి బంగారు తాళిబొట్టును పీలేరులో తెలియని వ్యక్తికి రూ. 10 వేలు కు అమ్మి జల్సా చేశారు. అనంతరం ఐరాల పోలీసులు ఒక దొంగతనం కేసులో ఇద్దరిని జైలుకు తరలించారు. అయితే ఇడుపులపాయలోని అటవీ ప్రాంతంలో దాచిపెట్టిన వెండి, బంగారు వస్తువులను తీసుకుని వచ్చే క్రమంలో వీరన్నగట్టుపల్లి గ్రామ సర్కిల్ వద్ద పోలీసులు పి.శివకుమార్ ను పట్టుకుని అరెస్టు చేశారు. అనంతరం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. దొంగలించిన ఆభరణాల విలువ సుమారు రూ. 2.30 లక్షలు వరకు ఉంటుందని డిఎస్పీ వెల్లడించారు. ఈ దొంగతనం కేసును ఛేదించిన హెడ్ కానిస్టేబుల్ మధుసూదన వర్మ, కానిస్టేబుల్ మహేష్ లను డిఎస్పీ వినోద్ కుమార్ తో పాటు సిఐ చాంద్ బాషా అభినందించారు.

# అనాధవృద్ధులకు అన్నదానం




వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక రాజీవ్ కాలనీలో ఉన్న మదర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి అనాధవృద్ధులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం, పండ్లు-స్వీట్లు పంపిణీ చేశారు. ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ మాట్లాడుతూ దాదాపు 30 ఏళ్ల నుంచి జాతీయ వాదం, దేశభక్తి, నమ్మిన సిద్ధాంతం కోసం బిజెపితో పని చేస్తున్న వ్యక్తి శశిభూషణ్ రెడ్డి అని కొనియాడారు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేస్తూ, బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు రామ చంద్రా రెడ్డి, సుష్మా, సునీల్, ప్రసాద్‌రెడ్డి, చరణ్, పవన్, మాధవ, శివ, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

# పాదయాత్రకు ఘన స్వాగతం

ఉమ్మడి కడప జిల్లా సిద్ధవటం మండలం టిడిపి నాయకులు శ్రీనిత్యపూజ కోన చేపట్టిన పాదయాత్ర కు సోమవారం టిడిపి రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య శాలువా కప్పి పూల మాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే జనసేన నాయకుడు అతికారి కృష్ణ పాదయాత్ర చేస్తున్న నాయకులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా అరాచక విధానాలే ఆ పార్టీ పతనానికి కారణం

## మదనపల్లిలో షాజహాన్ బాషా గెలుపు శుభసూచకం

## మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ హర్షం

మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలో రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన షాజహాన్ బాషాకు మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం స్థానిక పుంగనూరు రోడ్డు నందు గల తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలకు దిగిన వైకాపా ప్రభుత్వానికి ఓటర్లు గుణపాఠం నేర్పారని గుర్తు చేశారు.గత ప్రభుత్వ కక్ష సాధింపుల్లో తాను బాధితుడేనన్నారు.రాజంపేట పార్లమెంట్ పరిధిలో విలువల కలిగిన నిజాయితీపరుడైన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఒడిపోవడం బాధాకరమ న్నారు. రాష్ట్రంలో అవినీతి పాలనకు కేవలం 11 సీట్లు మాత్రమే ప్రజలు ఇచ్చారన్నారు.గతంలో ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీ వేదికగా విమర్శలు చేస్తే సవాలుగా స్వపక్షం తీసుకుని తప్పులను సరిదిద్దుకొని ప్రజలకు మంచి చేసేవిధంగా పనిచేశాయని,అయితే గత ప్రభుత్వం ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపులకు దిగి దనార్జనే ధ్యేయంగా ముందుకు సాగారని విమర్శించారు.మదనపల్లె నియోజకవర్గంలో లే ఔట్స్ కు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం కలిగించారని,ఈ విషయాన్ని తాను ప్రశ్నించినందుకు తన లేఔట్ ని రద్దుచేసి, తన మెడికల్ షాపును సీజ్ చేశారని చెప్పుకొచ్చారు.అవినీతికి పాల్పడిన అధికారులకు సహకరించిన నాయకులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న



నారా చంద్రబాబునాయుడు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు చెబుతూ కూటమి ప్రభుత్వం అవినీతి పాలన అంతానికి చర్యలు చేపట్టాలని కోరారు.నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# వికలాంగుల సేవయే - విశ్వ మానవ సేవ

## వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ సోమశేఖర్ రెడ్డి

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: అవయవాలులేని వికలాంగులకు చేసే సేవ , అన్ని సేవలకన్నా ఉత్కృష్టమైనదని, అంగవికలురకు సేవచేయడానికి కులం, మత, జాతి, భాషా, ప్రాంతీయబేధాలు ఉండవని, మూడుదశాబ్దాల క్రితం పులివెందుల ఏఎస్పీగా, అనంతరం కడప ఎస్పీగా మన జిల్లావాసుల శాంతిభద్రత అంశంలో రాజీ లేని పోరుకొనసాగించి, సామాన్య ప్రజల రక్షణయే ధ్యేయంగా విధినిర్వహణ సాగించిన ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ సేవలు అమూల్యమైనవని, తన తల్లిదండ్రులైన గిరిజ, చెన్నప్పల జ్ఞాపకార్థం తాను గతంలో పనిచేసిన పులివెందులపై ప్రత్యేకమైన అభిమానంతో ఈ ప్రాంత వికలాంగులకు 25 వేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను 30 మంది నిరుపేద వికలాంగుల కుటుంబాలకు సంఘమిత్ర సేవా సంస్థ అధ్యక్షులు సిరాజుద్దీన్ ద్వారా పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని పులివెందుల ప్రాంతంలో పనిచేసిన ఉన్నతాధికారులు ఎక్కడికి వెళ్లిన ఈ ప్రాంతంపై ప్రత్యేకమైన అభిమానాన్ని కలిగి ఉంటారని, ఈ ప్రాంత ప్రజల స్వచ్ఛమైన మనసు, కల్మషం లేని ఆప్యాయతానురాగాలతో కూడిన పలకరింపు ఎక్కడికి వెళ్లినా మరచిపోలేరని స్వామి వివేకానంద విద్యాసంస్థల అధినేత సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలోని సైబరాబాద్ కమిషనర్ గా పనిచేసి, ప్రస్తుతం టిఎస్ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథ్ చెన్నప్ప సజనార్ తన తల్లిదండ్రుల స్మారకార్థం పులివెందుల పట్టణం పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో హెలెన్ కెల్లర్ స్మారకోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో సంఘమిత్ర సేవా సంస్థ అధ్యక్షులు సిరాజుద్దీన్, సోమశేఖర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజుల్లా తదితరుల చేతుల మీదుగా 30 మంది నిరుపేద వికలాంగుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అంతకు మునుపు అంధ బధిర దివ్యా%శీ%గుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తదనంతరం పులివెందుల ప్రాంతానికి చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిఎస్పీగా పనిచేస్తున్న



నారాయణస్వామి రెడ్డి తన మాతృమూర్తి వెంకటలక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. అంతకుమునుపు దివంగత వెంకటలక్షుమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించి, ఆమె పవిత్ర ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సోమశేఖర్ రెడ్డి, సిరాజుద్దీన్, హాఫీజుల్లాలను ఏపీ దివ్యా%శీ%గుల నెట్ వర్క్ కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పులివెందుల పట్టణం రోటరీపురానికి చెందిన వల్లెపు రోజా అనే అంధురాలైన తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థినికి బిఈడి విద్య కొరకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని సోమశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, గంగాధర్ రెడ్డి, బషీర్, జగదీష్, రాజు, డేవిడ్ తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మనఊరికోసం స్వచ్చంద సేవా సంస్థ

సిద్దవటం, మేజర్ న్యూస్: సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్ద మంగళవారం మాన వత్వం చాటుకుంది. పుల్లంపేట మండలం సీతారాంపేట గ్రామానికి చెందిన బీమిశెట్టి బలరామయ్య (32) అనే వ్యక్తికి భయం కరమైన క్యాన్సర్ (లుకేమియా) సోకడంతో వారి కుటుంబం ఒక్కసారిగా కుదేలైంది. దాతల సహాయముతో రూ.63వేలు విరాళాలు సేకరించి వారికి అందజేశారు. వారు స్వచ్ఛంద సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## పెండింగ్ వేతనాలు చెల్లించి, మెస్ ఛార్జీలు పెంచాలి: ఏఐటీయూసీ



కడప ఏడురోడ్లు, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ఏఐటీయూసీ సమితి ఆధ్వర్యంలో కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీసులో ఏడి కరిముల్లాకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసు బ్బారెడ్డి మాటాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు గత 22 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలను నడుపుచున్నారు వీరికి ఇప్పటికీ సరైన గుర్తింపు లేదని, ఇప్పటివరకు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ ఛార్జీలు పెంచలేదు. చాలీ చాలని మెస్చార్జిలతో ఏజెన్సీలను నడపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు కొత్త ప్రభుత్వం అయినా సమస్యలు పరిష్కరిం చాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షుడు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి సులోచనమ్మ జిల్లా ఉపాధ్యక్షులు మేరీ, జిల్లా నాయకులు శంక రన్న, వెంకట లక్ష్మమ్మ, ఉమాదేవి, సుబ్బారెడ్డి, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు జీవితం అందరికీ ఆదర్శం

### జాప్ నాయకులు



కడప సిటి, మేజర్‌న్యూస్: ఈనాడు పత్రికాధిపతి రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయం కృషితో కష్టపడి అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి రామోజీరావని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం వి సూర్య నారాయణ రెడ్డి అన్నారు మంగళవారం నగరంలోని జాప్ కార్యాలయంలో జర్నలిస్టులు రామోజీరావు చిత్ర పటానికి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈనాడు దినపత్రిక స్థాపించి తెలుగు పత్రికా ప్రపంచంలో నవ శకానికి నాంది పలికారని చెప్పారు ఈనాడు మీడియా సంస్థ ద్వారా నిజాలను నిర్భయంగా ప్రసారం చేసి సమాజాన్ని చైతన్య పరిచారని చెప్పారు ఈనాడు ముందడుగు ద్వారా సామాన్యులకు చేరువగా సమాచార హక్కు చట్టం, సుజలాం, సుఫలాం అంటూ పరిశుభ్రత కోసం ఊరూవాడా చైతన్యం వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు మాదాల వెంకటేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మామిళ్ళ యల్లారెడ్డి, సూర్య బ్రాంచ్ మేనేజర్ ఎ నాగరాజు, జిల్లా బ్యూరో రంగయ్య ఎన్‌యుజెఐ మాజీ సభ్యులు జ్యోతి జార్జి, కానగల సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను కలిసిన మండల నాయకులు



ఖాజీపేట మేజర్ న్యూస్: బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా విజయవాడలోని లెమన్ ట్రీ హోటల్‌లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను రావులపల్లి టిడిపి నేత గంగవరం ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు. కార్యక్రమంలో గంగవరం ఆదినారాయణ రెడ్డి (బాబు), ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, కొత్తపేట పోకల బుజ్జిరెడ్డి, బొర్రా శివరామిరెడ్డి,దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు

## ఎస్సార్ఐటీ కళాశాల ఎంబిఏ విద్యార్థుల ప్రతిభ




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ జేఎన్టీయు అనంతపురం వారు ఇటీవల విడుదల చేసిన ఎంబిఏ సెకండియర్ నాలుగవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో సాయి రాజేశ్వరి ఇన్సుట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఏ విద్యార్థులు తస్లీమ్ ఖావమ్ 89శాతం, ధరణీ 85.25శాతం, కృష్ణ చైతన్య 84.5శాతం, ఆశ్రిత 84.25 శాతం, యశ్వంత్ 84 శాతం, ఆయేషా తబ్సీమ్ 84 శాతం శాతం మార్కులు సాధించి కళాశాల టాపర్స్‌గా నిలిచారని ప్రిన్సి పాల్ పాండురంగన్ రవి తెలియజేశారు. ఈ సందర్భముగా పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, ఎంబిఏ హెచ్ఓడి షబానాబి, అధ్యాపకులు అభినం దించారు.

## టిడిఎల్‌పి సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ లెజిస్లేటివ్ సమావేశానికి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి హాజరయ్యారు. మంగళవారం విజయవాడలో జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశానికి ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్న సందర్భంగా మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్టీ చేయవలసిన అభివృద్ధి, పలు అంశాలపై చర్చించారు.

## రైతులకు అందుబాటులో వ్యవసాయ యంత్ర పరికరాలు

అట్లూర, మేజర్ న్యూస్: అట్లూరు మండల వ్యవసాయ అధికారి జి రామ కృష్ణయ్య గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ యంత్ర సేవా పథకం కింద 2021-2022 సంవత్సరానికి యంత్ర పరికరాలను ప్రభుత్వం సరఫరా చేసిన వ్యవసాయ పనిముట్లను వినియోగించుకోడానికి మండలంలో ఉన్నటువంటి రైతులే వ్యవసాయ పనులు చేసుకోవడానికి ట్రాక్టర్‌తో కూడిన వ్యవసాయ పనిముట్లను అద్దెతో మిగిలిన రైతులకు అందుబాటు లోకి కలవు అట్లూరు మండలంలోని ఏడు రైతు భరోసా కేంద్రాల పరిధిలోనీ గ్రామాలలో రైతులు గ్రూపుగా ఏర్పడి యంత్రాలను తీసుకున్నారు ప్రతి రైతు భరోసా కేంద్రం నుండి రైతులు గ్రూపుగా ఏర్పడి వ్యవసాయ పనిముట్లను తీసుకున్నారు అట్లూరు ఆర్బికే కేంద్రం నుండి శ్రీరామ్ ఆర్ఎంజి గ్రూపు ట్రాక్టర్ తొమ్మిది చెక్కల గొర్రు , కొండూరు ఆర్బికె కేంద్రం నుండి ట్రాక్టర్ , ట్రాలీ 9 చెక్కల గొర్రు , స్ప్రేయర్, రోటవేటర్ మాడపూరు ఆర్బి కే కేంద్రం నుండి శ్రీ వెంకటేశ్వర ఆర్ఎంజి గ్రూపు మినీ ట్రాక్టర్ మినీ రోటవేటర్, కమలాకూరు లక్ష్మీనరసింహ ఆర్ఎంజి గ్రూప్ ట్రాక్టర్, తంబలగొంది శ్రీకృష్ణ ఆర్ఎంజి గ్రూప్, ట్రాక్టర్, ట్రాలీ, స్ప్రేయర్, ముత్తుకూరు ఆర్బికే కేంద్రం నుండి శ్రీ వెంకటేశ్వర ఆర్ ఎం జి గ్రూపు 6 రోటవేటర్స్ , కుంభగిరి ఆర్ బి కే నుండి శ్రీ సాయి ఆర్ఎంజి గ్రూప్ 9,5 చెక్కల గొర్రు, రోటవేటర్‌లు మండలంలోని ఆర్బి కే కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని ఎవరికైనా బాడుగకు కావలసిన రైతులు వారి యొక్క రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించి రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు

## పొటాటో రోజూ తింటే ఆరోగ్యకరమైనా?!



పొటాటో అంటే ఎవరికిష్టం ఉండదు చెప్పండి. మరీ ముఖ్యంగా చిన్నపిల్లలకి పొటాటోతో చేసిన ఏ వంటకమైనా ఎంతో ఇష్టంగా తింటారు. ఇక పెద్దవాళ్లు కూడా పొటాటో సలాడ్, ఫ్రెంచ్ ఫ్రైస్ ఇలాంటి రకరకాల వంటకాలతో దీన్ని రోజూ తింటూనే ఉంటారు. ఇలా బంగాళదుంపని రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదా? కాదా? లేదా ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తాయా? అని తెలుసుకోవాలనుందా? దీనికి వైద్యులు ఏం సూచిస్తున్నారంటే?!

పొటాటోలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఐరన్, విటమిన్ సి, విటమిన్ బి6లు కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి.

బంగాళదుంపల్ని నూనెలో డీప్ ఫ్రై చేసుకుని తినడం కన్నా.. వాటిని ఉడకబెట్టుకుని తింటే ఆరోగ్యానికి మంచిదని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. నూనెలో వేయించిన పొటాటోని తీసుకుంటే శరీరంలో అనారోగ్యకరమైన కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

మీకు నీరసంగా ఉన్నప్పుడు ఉడకబెట్టిన బంగాళదుంపల్ని తీసుకుంటే తక్షణమే శక్తి వస్తుంది. ముఖ్యంగా పొటాటో మెదడు, ఎముకల ఆరోగ్యానికి ఎంతోమంచిది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న బంగాళదుంపల్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా మేరకే వాటిని తీసుకోవాలి.

# నష్టాల ఊబిలో ఉద్యాన రైతులు

**ఈ ఏడాది ఉద్యాన పంటలు రైతులను నట్టేట ముంచుతున్నాయి. ధరల పతనంతో ఆందోళన చెందుతున్నారు. తెగుళ్ల కారణంగా దిగుబడి అంతంతమాత్రమే ఉన్నా బొప్పాయి, చీనీ కాయలకు ధరలు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కొనేళ్లుగా వాణిజ్య పంటలు సాగు చేసి తీవ్ర నష్టాలు చూసిన రైతులు ఈ సారి బోరు బావుల ద్వారా ఉద్యానవన పంటలపై ఆసక్తి చూపారు. ఉద్యాన పంట ఉత్పత్తులు చేతికి వచ్చిన సమయంలో ధరలు లేకపోవడంతో నష్టాలు వస్తున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రి పురం, తొండూరు, లింగాల, పులివెందుల, వేముల మండలాలలో దాదాపు 27వేల హెక్టార్లలో చీని సాగులో ఉంది. జిల్లాలోనే పులివెందుల నియోజవర్గంలోని చీని కాయలకు రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడి ప్రాంత చీనీకాయలు అధిక రోజులు నిల్వ ఉండడంతో పాటు, కాయలు నాణ్యత సైతం బాగా ఉండడంతో మంచి డిమాండ్ ఉంది. ఇక్కడి నుంచి కాయలను ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి. ఈ ఏడాది ధరలు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు చీని చెట్లకు తెగులు అధికం కావడంతో వాటిని నివారణ కోసం వేల రూపాలయు వెచ్చించి క్రిమిసంహారక పిచికారి మందులు కొడుతున్నా ఏం మాత్రం ప్రయోజనం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయంలో టన్ను చిన్ని కాయలు రూ. 50 వేల నుంచి రూ. 60 వేలు ఉండేది. వ్యా పారులు తోటల వద్దనే కొనుగోలు చేశారు. అ ఏడాది టన్ను రూ. 36 వేలు దాటక పోవడంతో తీవ్ర నష్టం వస్తుందని రైతులు చెబుతున్నారు. ధరల స్థిరీకరణ ఏర్పాటు చేశామంటున్న పాలకులు, ప్రభు త్వం ఆ మేరకు ఎక్కడ చర్యలు తీసుకున్న దాఖ లాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొప్పాయి ధరలు పతనం నియోజకవర్గం వ్యాప్తంగా బొప్పాయి సాగు ఇటీవల కాలంలో ఘననీయంగా పెరిగింది. రెండేళ్ల నుంచి ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు వాటి సాగుకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో టన్ను బొప్పాయి కాయలు రూ.14 వేల నుంచి రూ. 16 వేలకు నడిచింది. అయితే ఇటీవల వ్యాపారులు ధరలను అమా ంతంగా తగ్గించడంతో తీవ్రంగా నష్ట పోతున్నామని సాగు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల ప్రాంతం నుంచి పంట ఉత్పత్తులను వ్యాపారులు స్థానికంగా కొనుగోలు చేసి తమిళనాడు ,మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ,పంజాబ్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. అయితే పై మార్కెట్లో ధరలు తగ్గినట్లు దళారులు చెబుతూ కేవలం తోటల వద్ద తను టన్ను రూ. 6 వేలకు కొనుగోలు చేయడం పట్ల రైతులు ఆందోళన చెందు తున్నారు. టన్ను రూ. 15 వేలు ఉంటేనే కొంతమేర లాభసాటిగా ఉంటుందని, లేకపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని బొప్పాయి రైతులు చెబుతున్నారు. ఏడాది అరటి ధరలు సైతం పెరగకపోవడం వల్ల అరటి రైతులు సైతం నష్టాలు చెవి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం నుంచి కరువైన ప్రోత్సాహం.. రెండేళ్ల నుంచి ఉద్యానవన పంటలు సాగుచేసిన రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం నిలిపివేయడం పట్ల ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అరటి సాగు చేసే రైతులకు రెండు సంవత్సరాల సాగుకు కలిపి హెక్టారుకు రూ.4 వేలు ప్రోత్సాహం లభించేది. అదేవిధంగా బొప్పాయి సాగు చేసే రైతులకు హెక్టారుకు రూ. 2 వేల ప్రోత్సాహం ప్రభుత్వ అందజేసేది. గడిచిన రెండేళ్ల నుంచి ప్రభుత్వం ఈ పథకాలను రద్దు చేసింది. ఈ ప్రోత్సాహం రాకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యావత్తు ప్రపంచం అమరావతి వైపు చూస్తోంది

### ఎంపిటిపి సుంకేసుల బాష



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చింది రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల బాషా వెల్లడించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రానికి రాజధాని లేదు యావత్తు ప్రపంచం రాష్ట్రం వైపు చూసేలా అమరావతిని చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తాడని బాషా తెలిపారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా నూతన ప్రభుత్వం కృషి చేయాలి

## ఏఐటియుసి ఏఐటియుసి

జద్వేలు మేజర్‌న్యూస్: ఏఐటియుసి బద్వేలు ఏరియా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అన్ని సంఘాల కార్మిక నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి హాజరయ్యారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం కార్మికులకు న్యాయం జరిగేలాగా పనిచేయాలని వారు అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2006 సంవత్సరంలో సంక్షేమ బోర్డు ప్రారంభమై 2019 తరువాత గత ప్రభుత్వం సంక్షేమ బోర్డులు నిర్వీర్యం చేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ లో కూటమి తరపున మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని పెట్టడం జరిగినందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లేబర్ డిపార్టుమెంటులో సంక్షేమ కార్డులు పొందిన 22 లక్షల మంది కార్మికులే కాకుండా కార్డులు పొందని కార్మికులు సుమారు 30 లక్షల మంది వేరసి 50 లక్షల మంది వున్నారు వారికి న్యాయం చేయాలి గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన క్లాప్ మిత్ర ఏజెన్సీపై విచారణ చేయాలని ఆ ఏజెన్సీ రద్దుచేసి కార్మికులు పర్మినెంట్ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం యివ్వాలని స్వచ్ఛభారత్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీసం రెండు సంవత్సరాల పైబడి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇచ్చేలాగా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు




డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వీరశేఖర్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏఐటియుసి ఏరియా ప్రధాన కార్యదర్శి పి.వి. రమణ ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య సీనియర్ నాయకులు జె.వి.రమణ వై.వి. రమణ మినీ లారీ యూనియన్ కార్యదర్శి రవీంద్ర సుమో వర్కర్స్ యూనియన్ నాయకులు తంబి నాసర్ మిగతా కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు,

# అక్రమ అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యు




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ యాజమాన్యాలు పాఠశాలల ప్రారంభం కాకమునుపే అక్రమ అడ్మిషన్లు చేశారని ఆయా పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్‌యు) జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ అన్నారు మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాల యంలో డీఈఓ అను రాధకు ఆమె చాంబర్ లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో బద్వేల్, ప్రొద్దుటూరు, పులివెందుల,మైదుకూరు నియోజవర్గ ప్రాంతాల్లోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పెద్ద,పెద్ద హోర్డింగ్స్ వేసి విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తూ ఇప్పటికే 70% అక్రమ అడ్మిషన్లు నిర్వహించారని ఆరోపించారు దీనికి సంబంధించి పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి రాఘవ రెడ్డి చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు కడప, ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈవోలు రాజగోపాల్ రెడ్డి,కృష్ణప్పలు కూడా పట్టించు కోవడం లేదని అసలు వాళ్ళు విధులు నిర్వహిస్తున్నారో లేదో తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా స్పందించి కార్పొరేట్ యాజమాన్యాలను కట్టడి చేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అన్నమయ్య జిల్లా పిడియస్ యు నాయకుడు స్వరూప్ తేజ, పిడిఎస్ యు నగర నాయకులు రాజు ఉన్నారు.

# నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

## డివైఎఫ్ఐ డిమాండ్




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : నీట్ పరీక్ష 2024 ఫలితాలు నీట్ పరీక్ష నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రులు నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఎన్జీవో కార్యాలయం ఆవరణం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నీట్ పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రం గల ఒకే సీరియల్ నెంబర్లతో కూడిన ఉన్న విద్యార్థులకు ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కనుక నీట్ పరీక్ష నిర్వహణ ఎన్ టి ఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నీటి పరీక్షల ఫలితాలపై అనేక గందరగోళాలు అనుమానాలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నందున పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి నంద్యాల తులసిశ్వర యాదవ్,జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్,పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యజ్ఞంలా సీడ్ బాల్స్ విత్తే కార్యక్రమం

## - మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి




కురబలకోట,మేజర్ న్యూస్ : పచ్చదనం పెంపొందించే మహా యజ్ఞంలో భాగంగా అడవుల్లో చెట్ల సంఖ్యను పెంచే దిశగా సీడ్ బాల్స్ వేస్తున్నామని మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు. మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,తెట్టు గ్రామ పంచాయతీ పరిధిలో గల అటవీ ప్రాంతంలో మదనపల్లి జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ లయన్ కామకోటి ప్రసాదరావు సహకారంతో పాఠశాల విద్యార్థులు,సిబ్బందితోపాటు లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డితో కలసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ దేశంలో జనాభా సంఖ్య పెరగడం పట్టణాలు విస్తరించడంతో అడవులు విస్తీర్ణం తగ్గడం,పరిశ్రమల రాకతో చెట్లను విచ్చలవిడిగా నరికివేయడం వలన పర్యావరణ సమతుల్యత లోపించి అతివృష్టి,అనావృష్టి పరిస్థితులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష సీడ్ బాల్స్ ను అటవీ ప్రాంతంలో వేయడం వలన కొత్తగా మొక్కలు చిగురించి పచ్చదనం మరింత విస్తరిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వేప,కానుగ,మద్ది,రాగితోపాటు ఇతర విత్తనాలు కలిగిన 20 వేల సీడ్ బాల్సును తెట్టు ప్రాంతంలో గల గుట్టలు నుండి హార్సిలి హిల్స్ క్రింది భాగం వరకు వేయడం జరిగిందని వెల్లడించారు. అంతేకాకుండా ఇది వరకే మదనపల్లి మండలంలో రాష్ట్ర సరిహద్దు పంచాయతీల్లో 20వేల సీడ్ బాల్స్ ను వేయడం జరిగిందని చెప్పారు. ఇంకా 60 వేల సీడ్ బాల్సును నియోజకవర్గంలో అవసరమైన ప్రదేశాల్లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకారం అందించిన కామకోటి ప్రసాద రావుకి,జ్ఞానోదయ పాఠశాల సిబ్బందికి,విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీడ్ బాల్సును వేసే కార్యక్రమంలో తెట్టు అటవీ సమీపంలో గల గ్రామాల ప్రజలు భాగస్వాములై సంపూర్ణ సహాయ,సహకారాలు అందించడం జరిగిందన్నారు.

# వైసిపి నాయకులు పై దాడులు ఆపి అభివృద్ధి చేయండి

## -ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన కూటమి అభ్యర్థులు, టిడిపి నాయకులు వైసీపీ నాయకులపై కార్యకర్తలపై అనవసరంగా దాడులకు పాల్పడుతున్నారని ఇది చాలా తప్పు అని జమ్మలమడుగు ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టనంలోని రామసుబ్బారెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈసార్వత్రిక ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థులు అందరూ కలిసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసీపీ నాయకులపై కార్యకర్తలపై అనవసరంగా దాడులకు పాల్పడడం వారిని ఇబ్బందులకు గురిపెట్టడం సబబు కాదని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి వైపు ప్రభుత్వం వ్యవహరించాలని అన్నారు. ఈ విధంగా దాడులు చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు మీపై నమ్మకంతో అధికంగా ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించారని ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని అనవసరంగా దాడులకు పాల్పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు నివారించండి

## డి.పి.ఎం.ఓ డాక్టర్ నాగశశి భూషణ్ రెడ్డి






బద్వేలు మేజర్‌న్యూస్: మంగళవారం బద్వేలు మున్సిపాలిటీ కార్యాలయం నందు ఆశ కార్యకర్తల సమావేశం జరగడంమై నది. ఈ కార్యక్రమం బద్వేలు మండలం తొట్టిగారిపల్లి,సురేంద్ర నగర్,కోటవీధి పట్టణ ప్రాథమిక మెడికల్ ఆఫీసర్స్ ఏ.ఎన్.ఎం లు,ఆశాలు కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సమావేశపరిచి,డాక్టర్ శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ పునరుత్పత్తి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం భాగంలో గర్భిణీ స్త్రీలను చిన్న పిల్లలను వారి సేవలను అప్డేట్ చేయవలసినదిగా పేర్కొనడమైనది ఈ-ఆశ యాప్,ఏఎన్ఎం యాప్ సిహెచ్ఓ యాప్, ప్రతిరోజు ఓపెన్ చేసి గర్భిణీ స్త్రీలను చిన్నపిల్లలను యుక్తవయసు ఉన్న పిల్లలకు రక్త పరీక్షలు చేయించి రక్తహీనత లేకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నది, గర్భిణీ స్త్రీలు అందరికీ సరైన ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు అందించి, మరియు ముఖ్యంగా కష్టతరమైనటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించి 102,108 వాహనము ఉపయోగించుకొని సరైన సమయంలో సరైన చికిత్సను అందించవలసినదిగా మెడికల్ ఆఫీసర్స్ కు ఆదేశించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ లో గర్భిణీ స్త్రీలను బాలింతలను చిన్నపిల్లలను మోగ్లోబిన్ పరీక్షలు చేయించి ఆన్లైన్లో నమోదు చేయవలసినదే ఆవశ్యకత ఎంత అయినదని పేర్కొన్నారు. అరుణకుమారి జిల్లా పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు యుక్త వయస్సు పిల్లలందరికి కూడా అనీమియా ముక్తభారత్ కింద ఐరన్ టాబ్లెట్స్ క్యాల్షియం మాత్రలు ఇచ్చి రక్తం హీనతను నివారించవలసిన ఆవశ్యకత ఎంత అయినదని పేర్కొనడమైనది, నారాయణ జిల్లా పోగ్రామ్ మేనేజర్ మాట్లాడుతూ, రీ ప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ మరియు అన్మోల్ లో కచ్చితంగా గర్భిణీ స్త్రీలను చిన్నపిల్లలను బాలింతలను నమోదు చేసి వారికి సేవలు అందించి ఆన్లైన్లో అప్డేట్ చేయవలసిందిగా కోరడమైనది వైద్యాధికారులకు మరియు ఆరోగ్య సిబ్బందికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది అనంతరం,1,సురేంద్రనగర్ పట్నం ఆరోగ్యం కేంద్ర పరిధిలోని, వెంకటయ్యనగర్ నందు జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిపి గర్భిణీ స్త్రీలను చిన్నపిల్లలను రక్తహీనత ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలను ప్రతి లబ్ధిదారులను విచారణ చేసి సేవలను గురించి అరతీయుడమైనది, సిబ్బందికి సరియైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగశశిభూషణ్ రెడ్డి డిపిఎమ్ఓ జిల్లా స్టాటికల్ ఆఫీసర్ అరుణకుమారి జిల్లా పబ్లిక్ నర్సు ఆఫీసర్ కె.నారాయణ,డిపిఎంయు హరినాథ్ డిప్యూటీ స్టేటస్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోష్ణ స్వర్ణలత డాక్టర్ జె.వినయ్ కుమార్ పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య మరియు డాక్టర్ శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి కె.వెంకటమ్మ హెల్త్ సూపర్వైజర్ విలేజి హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు మరియు ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పైన మొదటి సంతకం పెడుతున్న ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



బద్వేలు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం కూటమి ఇచ్చిన హామీ మెగా డీఎస్సీపై బాబు ు మొదటి సంతకం హామీని అమలు పరచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు మంగళవారం ఉదయం స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ పట్టణ కమిటీ మరియు బద్వేలు రూరల్ కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ రాష్ట్రంలో మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి కి అత్యధిక మెజార్టీ రాష్ట్ర ప్రజలు గెలుపును ఇచ్చారు కూటమి మేనిఫెస్టో లో ఇచ్చినటువంటి హామీ మేరకు మెగా డీఎస్సీ పై బాబు తొలి సంతకం చేస్తానని ఇచ్చినటువంటి హామీని రేపు జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మేరకు ప్రమాణ స్వీకారం రోజు మెగా డీఎస్సీ పై తొలి సంతకం పెట్టి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు మెగా డీఎస్సీ సహకారాన్ని నిజం చేయాలని కోరుతున్నాము ప్రధానంగా పెద్ద ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇచ్చినటువంటి పాపాన పోలేదా అన్నారు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన కారణంగా రాష్ట్రంలోని లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులు మొన్న జరిగిన ఎన్నికలలో ఓటు ద్వారా గత ప్రభుత్వాన్ని సాగనంపారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వమైన నిరుద్యోగ యువతీ యువకుల పక్షాన నిలబడాలని ఇచ్చిన హామీలు అమలుకు శ్రీకారం చుట్టాలని కోరుచున్నాము నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు కూడా తెలుపుతున్నా మన్నారు. ఈసమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్ షరీఫ్,గంగనపల్లి నాగార్జున బద్వేలు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ముడమాల ఓబుల్ రెడ్డి ఉప్పులూరు బాల గురయ్యా ఉపాధ్యక్షులు యువరాజ్, ఆంజనేయులు, ట్రెజరర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడికి నివాళి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : ఈనాడు సంస్థల అధినేత ప్రముఖ వ్యాపారవేత్త అక్షర యోధుడు అయిన చెరుకూరి రామోజీరావు కు గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలో పెన్షనర్స్ భవన్ నందు ఘనంగా నివాళులర్పించారు. సభను ఉద్దేశించి గండికోట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వై చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రామోజీరావు గారి జీవితం పాల వ్యాపారం నుండి మొదలై ఈనాడు వ్యవస్థను స్థాపించి మరియు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాదులో ఫిలిం సిటీని స్థాపించి చరిత్రలో నిలిచిపోయినాడు అని అన్నారు ఆయన పడి లేచిన కెరటంలా జీవితంలో ఒడిదుడుకులు అనుభవించి ఈరోజు ఎందరికో మార్గదర్శకుడు అయ్యారన్నారు ఆయనను ప్రతి ఒక్కరం స్మరించుకోవాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. మీ వైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ ఆయన అక్షర యోధుడిగా ప్రసిద్ధికెక్కినాడు అన్నారు తెలుగు భాషా ప్రావీ ణ్యాన్ని పత్రిక రంగంలో మునుముందుకు తీసుకుపోయాడన్నారు ఆయన సంస్థలలో ఎంతో జీవితం కల్పించి ఆయన సేవలకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అవార్డు ఇవ్వాలని దీనిని కొత్తగా ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం ఆ విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గండికోట చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి చేరుకూరి వీరయ్య పెన్షనర్స్ అధ్యక్షుడు దేవదానం కార్యదర్శి జివి సుబ్బారెడ్డి పెద్దముడియం మండల విద్యాశాఖ అధికారి చింతకాయల చౌడయ్య సభ్యులు వి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మిజోరాం యూనివర్శిటీ ఇంటర్న్‌షిప్ కు మిట్స్ విద్యార్థుల ఎంపిక

### - అభినందించిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి



కురబలకోట,మేజర్‌న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్)లో మూడవ సంవత్సరము చదువుతున్న 10 మంది విద్యార్థులు మిజోరం యూనివర్సిటీ (సెంట్రల్ యూనివర్సిటీ)లో 30 రోజుల ఇంటర్న్‌షిప్ ఎంపికయినట్లు కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. యోగేంద్ర రంగా,బి.సుమంత్ కుమార్ రెడ్డి,ఎన్.పూజిత,మాధవరావు పుచ్చకట్ల,ఎం.భవిత,ఎం.ఇంద్ర కుమార్,జి.బిందుశ్రీ,పి.యాసిన్ ఖాన్ బి,పి.రుబీనా మరియు కె.రెడ్డి ప్రసాద్ అనే విద్యార్థులు ఈ ఇంటర్న్షిప్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు డేటా సైన్స్ డొమైన్‌లో రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లో పని చేస్తారని ఆయన అన్నారు. ఈ విద్యార్థులు నెల రోజుల పాటు ఈ ఇంటర్న్షిప్ లో పాల్గొంటారని ఆయన అన్నారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,విభాగాధిపతి డాక్టర్ కుసుమ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## నటన సామర్థ్యాన్ని వెలికి తీయడమే ఎలిగెంట్ ఎంటరటైన్మెంట్ లక్ష్యం

### వ్యవస్థాపకులు డాక్టర్ యాష్మన్ వెల్లడి



మదనపల్లె, మేజర్ న్యూస్ : నటనపై ఆసక్తి ఉన్నవారిలో దాగివున్న నటన సామర్థ్యాన్ని వెలికి తీయడమే ఎలిగెంట్ ఎంటరటైన్మెంట్ లక్ష్యమని వ్యవస్థాపకులు డాక్టర్ యాష్మన్ పేర్కొన్నారు. మంగళవారం సొసైటీ కాలనీలోని ఎలిగెంట్ ఎంటరటైన్మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ నుండి మొత్తం 25 ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయని,ప్రస్తుతం చంద్రప్పన్ (రామసముద్ర వాసి) అనే సినిమా చిత్రీకరణకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే పాటల షూటింగ్ పూర్తయిందని, .చంద్రప్పన్ సినిమా మదనపల్లి నియోజకవర్గం పరిసరాలలో చోటుచేసుకున్న యదార్థ ఘటనలను ఆధారంగా తెరకెక్కిస్తున్నామన్నారు. రూ.3 నుండి 4 కోట్ల ఖర్చుతో ఈ సినిమాను నిర్మిస్తున్నామన్నారు. ఈ సినిమాకు స్టోరీ,స్క్రీన్ ప్లే,డైలాగ్స్,డైరెక్షన్,సాంగ్స్ తాను,సంగీతం మహావీర్,డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ కర్ణ ప్యారాసిని వ్యవహరిస్తారన్నారు. ఇందుకోసం హీరో,హీరోయిన్లతోపాటు ఇతర నటుల ఎంపిక కోసం జూన్ 15 నుండి 25 అడిషన్స్ సొసైటీ కాలనీలో గల తమ కార్యాలయం నందు ఆడిషన్స్ జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సెలక్షన్లు ఉంటాయన్నారు. సినిమాకు మొత్తం 370 మంది నటుల అవసరం ఉందన్నారు. చిత్ర పరిశ్రమలో ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లి కీర్తి ప్రతిష్టలను పెంచడమే తన సంకల్పమన్నారు. నటనపై ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ట్రాంజెండర్ల హక్కులు అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం




కడప, మేజర్‌న్యూస్ : కడప సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఎస్.బాబా ఫక్రుద్దీన్, న్యాయ సేవా సదన్, కడప నందు "ట్రాంజెండర్ల హక్కులు, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగమార్పిడి వ్యక్తి అంటే పుట్టినప్పుడు ఆ వ్యక్తికి కేటాయించిన లింగంతో అతని లింగం సరిపోలని వ్యక్తి. లింగమార్పిడి వ్యక్తులు అంటే విభిన్న రూపాన్ని, వ్యక్తిగత లక్షణాలు, ప్రవర్తనను కలిగి ఉంటారు. ఇతర లింగాల నుండి భిన్నంగా ఉండటం వలన, లింగమార్పిడి వ్యక్తులు సామాజిక అణచివేతకు గురవుతారు, ఎందుకంటే సమాజం వారి లింగ గుర్తింపును అంగీకరిస్తుంది మరియు వారు వారిపై విధించిన శారీరక హింసకు గురవుతారు. విద్య లేకపోవడం, నిరుద్యోగం, ఇల్లు లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల కొరత, నిరాశ, మద్యం దుర్వినియోగం మరియు వారి జీవితాంతం వివక్ష వంటి వాటి నుండి వారు బాధపడుతున్న ప్రధాన సమస్యలు. వారి హక్కులను పరిరక్షించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి, భారత రాజ్యాంగం వారికి వారి స్వంత హక్కులను అందించింది, సుప్రీంకోర్టు వారికి "థర్డ్ జెండర్" గా గుర్తించబడే హక్కును ఇచ్చింది మరియు వారికి కొన్ని సంక్షేమ చర్యలను అందించింది.భారతదేశంలో, లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 లింగమార్పిడి వ్యక్తుల హక్కులను పరిరక్షిస్తుంది మరియు వారి సంక్షేమం కోసం అందిస్తుంది. వారసత్వపు హక్కు, సెక్షన్ 6, 7, 18, 354, ఉచిత న్యాయ సహాయము, గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, వన్ స్టాప్ సెంటర్ విధులు, పారా లీగల్ వాలంటీర్లు విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధులు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ ఆర్ వి కృష్ణ కిషోర్, అడిషనల్ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ కడప ఎస్ రవిబాబు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కడప ఆర్ సుభాష్ యాదవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డిసిఆర్బి కడప సయ్యద్ హాసన్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, దిశా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నస్రిన్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, ట్రాంజెండర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారిక, ఎన్జీవోలు మరియు ట్రాన్స్ జెండర్స్ లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 13 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు




మదనపల్లె, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు చేయడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. మంగళవారం స్థానిక సొసైటీ కాలనీలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో 13 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించి వారికి దృష్టి పరీక్షలు పూర్తి చేసిన అనంతరం వైద్యులు సలహాలు సూచనలు చెప్పి,మందులను అందించి వారిని వారి ఇండ్లకు పంపడం జరిగింది.ఈ సందర్భంగా అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ లయిన్స్ క్లబ్ ధ్యేయం అంధత్వ నివారణ అని అన్నారు.ఇందులో భాగంగానే నిరంతరం దృష్టిలోపాలు ఉన్న వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తూ,వారి కుటుంబాలకు కంటి వెలుగులు అందిస్తున్నా మని తెలిపారు.ఈ కార్యక్రమం మున్ముందు ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.కావున కంటిలో శుక్లము ఉన్నవారు లయిన్స్ క్లబ్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని దృష్టి సమస్యలు లేకుండా పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్,పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,లయన్ డాక్టర్ నివేదిత ఆసుపత్రి సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చంద్రన్న పట్టాభిషేకనికి తరలి వెళ్లిన తమ్ముళ్లు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగవసారి ప్రమాణస్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా సిద్ధవటం మండలం నుండి విజయవాడకు భారీగా తరలి వెళ్ళిన తమ్ముళ్లు వారు మాట్లాడుతూ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న మా ప్రియతమ నాయకులు నారా చంద్రబాబునాయుడు, ప్రమాణ స్వీకారం చేయబోతున్న మంత్రులు అందరికీ సిద్ధవటం మండలం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జి దశరథ రామానాయుడు మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి నిత్య పూజ కోన మాజీ చైర్మన్ జె రాజేంద్రప్రసాద్ మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయభాస్కర్ రెడ్డి పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు లింగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు పార్టీ సీనియర్ నేత శంకర్ రెడ్డి జంగాలపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి,మల్లు కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, పిచ్చిరెడ్డి తదితరులు తరలి వెళ్లారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన సతీష్ కుమార్ రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్ : వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు వైసీపీ వేంపల్లె మండల యువనేతలు రోహన్ నాగిరెడ్డి, తుషార్ నాగిరెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలు

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం యర్రబల్లె సుగాలి తాండాలో వెలసిన శ్రీశ్రీ కట్టమీద అభయ ఆంజనేయ స్వామి 18వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 10 గంటల నుంచి అన్నదానం, సాయంత్రం చెక్కభజన వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు విచ్చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు పొందవలసిందిగా యర్రబల్లె గ్రామ పంచాయతీ ప్రజలు కోరారు.







